TIMES OF VARTHA (11-06-2025)MADK_nelgiri main pages (13-02).qxd 6/11/2025 5:51 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 11 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 315 పేజీలు 08 వెల : 6/-




## భారత్‌లో తగ్గిన

# జననాలరేటు..

- సగటున రీప్లేస్‌మెంట్ రేటు 2.1 శాతం..ఇక్కడ 1.9 శాతమే
- 40 ఏండ్ల తర్వాత కిందకి : ఐరాస వెల్లడి
- ఇద్దరు పిల్లలు చాలంటున్న మహిళలు

జెనీవా : జనాభాపరంగా ఈ ఏడాదీ ప్రపంచంలోనే భారత్ నంబర్1 స్థానంలో కొనసాగుతోందని ఐరాస అనుబంధ సంస్థ ఐక్యరాజ్య సమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) పేర్కొంది. ఈ ఏడాది చివరికల్లా జనాభా 146 కోట్లకు చేరుకుంటుదని అంచనా వేసింది. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ (ఎస్ఓడబ్ల్యూపీ) పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు తెలిపింది. అయితే జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది.

40 ఏండ్ల తర్వాత తగ్గుముఖం : ఐరాస నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత్‌లో జననాల రేటు 1.9 శాతంగా ఉంది. ఏ దేశంలోనైనా సగటు 'రీప్లేస్ మెంట్ రేటు' కనీసం 2.1 శాతంగా ఉండాలి. కానీ, భారత్‌లో సంతానోత్పత్తి రేటు పడిపో యింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొనసాగుతోందని ఐరాస కితాబిచ్చింది. ప్రస్తుతం భారతదేశ జనాభా 146 కోట్ల దరిదాపుల్లో ఉంది. రాబోయే 40 ఏండ్లలో భారత జనాభా 170 కోట్ల గరిష్ట స్థాయికి చేరొచ్చు. ఆ తర్వాతి నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని ఐరాస విశ్లేషించింది.


ఐరాస నివేదికలోని అంశాలివే : భారత్‌లోని 68 శాతం

మిగతా 7లో..

## విద్యుత్ ఉద్యోగులకు

# కోటి ప్రమాద భీమా..

- రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం
- డిమాండ్ పెరిగినా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా
- రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 51,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని, ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తినిచ్చిందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారని, అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకు వచ్చామన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇంధనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయని, హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తల కిందులవుతుందని, గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకు వచ్చామని స్పష్టం చేశారు. దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుందని, ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుందని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్‌బిఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యా పరమైన ఆర్థిక సహాయంలోను రుణాలు అందించి చేయూత ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఏటీఎం కార్డు, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జీలు ఉండవని తెలిపారు. సహజ మరణానికి పది లక్షల వరకు ప్రమాద బీమా : సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత 1990లో తాను ఒక జాతీయ బ్యాంకుకు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు విద్యా రుణం ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవని, అర్బన్ ప్రాపర్టీ, నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు. విద్యార్థుల బాధలను

మిగతా 7లో..

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్..




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

విద్యార్థులు, జనరల్ బస్‌పాస్‌ల చార్జీలను తాజాగా తెలంగాణ ఆర్టీసీ పెంచిన దాదాపు దాదాపు 20 శాతం విషయం తెలిసిందే. దీంతో ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భవన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బస్ పాస్ ధరల పెంపునకు నిరసనగా ఇవాళ బస్ భవన్ ముట్టడికి యత్నించారు. పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలతో కలిసి బస్ భవన్ ఎదుట ఎమ్మెల్సీ కవిత బైటాయించారు. ఈ క్రమంలోనే ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. వెంటనే ఆర్టీసీ పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బస్‌పాస్ ధరలను పెంచి ప్రజలపై ప్రభుత్వం పెనుభారాన్ని మోపిందని మండిపడ్డారు. విద్యార్థులు, చిరుద్యోగులపై తీవ్రంగా ఆర్థిక భారం పడుతుందని, బస్‌పాస్ ధరలను పెంచి ప్రజలపై గుదిబండను మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పెంపుతో ఒక్క ప్రయాణికుడిపై నెలకు దాదాపు రూ. 300 పైగా భారం పడుతుందని అంచనా వేశారు. మరోవైపు అనేక రూట్లలో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడిందన్నారు. ఎమ్మెల్సీ కవితను తొలుత చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఇప్పుడు కంచన్ బాగ్ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇంతకు ఏ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారో స్పష్టంగా చెప్పడం లేదని పోలీసులపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బోనాల ఉత్సవాలు..

# రూ. 20 కోట్ల కేటాయింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నగరంలో ప్రసిద్ధి చెందిన పండుగ బోనాల ఉత్సవాలు అని .. త్వరలో ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. పండుగ కోసం ప్రభుత్వాన్ని రూ. 30 కోట్లు అడిగామని.. రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు.. : జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 2024 యాక్షన్ ప్లాన్‌ను సరిచేసుకుని 2025లో ప్లాన్ రెడీ చేసుకోవాలని అధికారులకు సూచించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లు ఈసారి జరగకుండా చూసుకోవాలన్నారు. గోల్కొండ జగదాంభిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అన్ని డిపార్టుమెంట్‌లు ఎక్కడ ఇష్యూ లేకుండా చూసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# మొహర్రం ఊరేగింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మొహర్రం ఏర్పాట్లపై మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజు ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జిహెచ్.ఎంసి అధికారులు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ-కా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్ ఎంఎల్ఏలు మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
11-05-2025


## పెంచిన బస్ పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

### ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోట గల్లి నీలం రామచంద్ర భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి బస్ పాస్ చార్జీలు 1150 నుంచి 1400, మెట్రో ఎక్స్ ప్రెస్ లో 1300 నుంచి 1600 వరకు దాదాపు 20 శాతం పెంచడం జరిగిందని, ఈ పెంపు పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక భారం పడుతుందని, స్కూలు కాలేజీలు ప్రారంభమవుతున్న సందర్భంలో ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదన్నారు. ఒకవైపు ఫ్రీ బస్సు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ మరొకవైపు పేద విద్యార్థుల పైన వసూలు చేయడం దుర్మార్గమని అన్నారు. వెంటనే పెంచిన బస్ పాస్ లను బస్సులను తగ్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 12 నుంచి ప్రభుత్వ పాఠశాల ప్రారంభమవుతున్న దృష్ట మౌలిక సదుపాయాలు కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, నిఖిల్, ముక్తశ్రీ, దుర్గాప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కెన్యాలో రోడ్డు ప్రమాదం:

## ఐదుగురు భారతీయులు మృతి



ఖతర్: కెన్యాలోని ఖతర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు బోల్తా పడి రెండు మూడు పల్టీలు కొట్టడంతో ఐదుగురు ప్రవాస భారతీయులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో 20 మండి గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. మృతులు కేరళలోని పలక్కడ్, తిరువళ్లకు చెందిన వారిగా గుర్తించారు. 28 మంది ప్రవాస భారతీయులు కెన్యాలో పర్యటిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు రియా(24), డెయిరా(07), గీతా షోజీ(08), జష్నా కుట్టికట్టచ్చులిల్(29), రుపీ మెహ్రీన్‌గా గుర్తించారు.

## మంత్రి పదవి ఇవ్వకుంటే ట్యాంకు పైనుండి దూకేస్తాం..

### యూత్ కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం బోధన్ పట్టణంలోని బీటి నగర్ లో గల వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడం సరికాదని అన్నారు. మంత్రి పదవి ఇచ్చేంతవరకు ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్,భూమేష్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఈదురు గాలులతో నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

### నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలో పోలీస్ కమిషనర్ పర్యవేక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




సోమవారం రాత్రి నిజామాబాద్ లో భారీ ఈదురు గాలుల కారణంగా నిజామాబాద్ నగరం తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ సందర్భంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ప్రయాణికులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలని, జేసీబీ ల సహాయంతో చెట్లను తొలగించాలని సంబంధిత సిబ్బందికి నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు. ఇలాంటి ఆపత్కాల పరిస్థితులలో ప్రజలు వెంటనే పోలీస్ లకు సమాచారం అందిస్తే అవసరం అయిన సహాయం అందిస్తామని, ప్రజల భద్రత సౌకర్యం కోసం పోలీసులు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

## చిన్నారులను అంగన్వాడీకి పంపించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అంగన్వాడీలకు చిన్నారులను పంపించాలని సామాజిక కార్యకర్త సనా పటేల్ కోరారు.బోధన్ పట్టణంలోని 18వ వార్డులో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి తల్లులకు అంగన్వాడీ కేంద్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తారని వివరించారు. తల్లిదండ్రులు తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్త శ్యామల ఉన్నారు.

# తెలంగాణ సాధించిన ఉద్యమ యోధుడికి ఇన్ని వేధింపులా..?

### కేసీఆర్ కు నోటీసుల వెనుక కాంగ్రెస్ కుట్ర

### కక్ష సాధిపుల రేవంత్ రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

### తనవి బీజేపీ, టీడీపీ మూలాలని రేవంతే చెప్పుకున్నడు

### ఈడీ కేసులో రేవంత్ కు మోడీ రక్షణ

### కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టును చేసి బాబుకు గురుదక్షిణ

### రేవంత్ కుటిలత్వంపై తెలంగాణ ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు

### హామీల అమలుకు చివరి వరకు పోరాడుతాం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ యోధుడు కేసీఆర్ కు ఇన్ని వేధింపులా అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. రాజకీయంగా కేసీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టు పై విషం కక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కుట్రలో భాగమేనని ఆయన మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. కేసీఆర్ ను విచారణకు పిలవడాన్ని తెలంగాణ ప్రజలు బ్లాక్ డేగా పరిగణిస్తున్నారని తెలిపారు. ఉద్యమ నేత, అభివృద్ధి, సంక్షేమ ప్రధాత కేసీఆర్ తో పెట్టుకున్నోళ్ళు ఎవరైనా మట్టి కొట్టుకుపోతరని ఆయన హెచ్చరించారు. గద్దెనెక్కిన తొలిరోజు నుంచే కక్ష సాధిపుల పర్వానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదన్నారు. తనవి బీజేపీ, టీడీపీ మూలాలని రేవంతే స్వయంగా చెప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ చదివిన మోడీ, చంద్రబాబు స్కూళ్లకు ఛీటింగ్ తప్ప రేటింగ్ లేదని ఎద్దేవా చేశారు. అవి కుసంస్కార స్కూళ్ళు కాబట్టే రేవంత్ రెడ్డి చెడి పోయిండన్నారు. అందుకే ఆయన ఫిరాయింపులు, పేమెంట్ కోటాలో రాహుల్ గాంధీ వద్ద ముఖ్యమంత్రి ఉద్యోగం సంపాదించుకొని తెలంగాణను దోపిడీ చేస్తూ డిల్లీకి డబ్బు మూటలు మోస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈడీ కేసులో రేవంత్ కు మోడీ రక్షణ అని, కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టును చేసి బాబుకు గురుదక్షిణగా ఇస్తున్నారని, కాంగ్రెస్ అధిష్టానానికి తన అసలు రంగు తెలియడంతోపదవి కాపాడుకునేందుకు రాహుల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ఇచ్చి తీరాలని తొడగొట్టిన మొనగాడు కేసీఆర్ అని,ఆయన పేర్కొంటూ కేసీఆర్ అనే మేరు పర్వతాన్నే ఢీకొట్టే దమ్ముందా అని మండిపడ్డారు. హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న డైవర్షన్ పోలిటిక్స్ తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేవంత్ కుటిలత్వంపై తెలంగాణ ప్రజల్లో ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నా యని ఆయన చెప్పారు. కేసులకు, విచారణలకు భయపడమని, హామీల అమలుకు చివరి వరకు ప్రజల పక్షాన పోరాడుతామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## గాలివానతో కూలీన ఇండ్ల బాధితుల పరామర్శ

### అభయ హస్తం కాలనీ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి..

### మల్యాల గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో సోమవారం రాత్రి గాలివానకు ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. ఇందులో భాగంగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్, అభయ హస్తం కాలనీ అధ్యక్షుడు ద్యారంగుల కృష్ణల ఆధ్వర్యంలో కాలనీ వాసులను పరమర్శించారు. అభయ కాలనీలో గాలివానకు అనేక నిరుపేదల ఇండ్లు నేల మట్టం కావడంతో ప్రజలు నిరాశ్రాయులు అయ్యారు. వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. గతంలో అభయ హస్తం కాలనీ అభివృద్ధి కోసం మహ్మద్ షబ్బీర్ అలీ రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారని, అదేవిధంగా ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి మోడల్ కాలనీగా మారుస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ కు విన్నవించడం జరిగిందన్నారు. గాలి వానతో జరిగిన నష్టాన్ని నేతల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలాగా కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, నర్సింగ్, ఆకాష్, షేరు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రగతిశీల భావాలు పెంపొందించుకోవాలి

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యార్థులు ప్రగతిశీల భావాలు పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు పిలుపునిచ్చారు. పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్. భవన్ ఆఫీసులోజీవ పరిణామం అనే అంశంపై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కర్క గణేష్ అధ్యక్షత వహించగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు తరగతులు బోధించారు. ఈ సందర్భంగా నర్ర రామారావు మాట్లాడుతూ., రాజకీయ అంశాలతో పాటు చరిత్ర, సైన్సు విషయాలను కూడా నేర్చుకోనే దృక్పథాన్ని కలిగిన వాళ్లు ప్రగతిశీల విద్యార్థులని అన్నారు. మనువాద శక్తులు మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల్ని మతం పేరుతో విడదీస్తూ, పీడిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజల్ని అప్రమత్తం చేయడంలో ప్రగతిశీల శక్తులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అందుకోసం తరగతులు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సైన్సు పట్ల, చరిత్ర పట్ల సమకాలీన రాజకీయాల పట్ల ప్రజల్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు మురళి, మాస్ లైన్ డివిజన్ నాయకులు నారాయణ, మోహన్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, పి.డి.ఎస్.యు. నాయకులు నసిర్, నాగేష్, సృజన్, సంతోష్, సునీల్, సాయి, కార్తీక్, అరవింద్, వైష్ణవి, లిఖిత, అక్షయ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## గుండారం జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులకు జాతీయ స్థాయి బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

వసుంధర విజ్ఞానమండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి విద్యార్థుల కవితల పోటీలలో నిజామాబాద్ గ్రామీణ మండలం గుండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. అశ్విని, ఎస్. విజయలక్ష్మి లకు బహుమతులను రవీంద్ర భారతిలో అందించారు. "ఆదివారం అమ్మకు సెలవు" అనే అంశం పై విద్యార్థులకు కవితల పోటీలను ఈ సంస్థ వారు నిర్వహించారు. ఇందులో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో మొదటి ఐదు స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేశారు. అయితే గుండారం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్. అశ్విని, 7వ తరగతి చదువుతున్న ఎస్. విజయలక్ష్మి ఉన్నారు. మంగళవారం రవీంద్ర భారతి వేదికగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఐఏఎస్ అధికారి రమణ చారి, తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ వెల్దండ నిత్యానందరావు, సంస్థ నిర్వాహకులు మధుకర్ వైద్యుల తదితరుల చేతుల మీదుగా విజేతలకు ఈ బహుమతులు అందజేశారు. అంతేకాకుండా ఈ బహుమతి తోపాటు విద్యార్థులకు వెయ్యి రూపాయల నగదు, మెమెంటో, శాలువా, సర్టిఫికెట్ అందించడం జరిగిందని వారికి మార్గదర్శన ఉపాధ్యాయులుగా వెంట వెళ్లిన తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ వారె దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ స్థాయి కవిత బహుమతులను అందుకున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అమర్నాథ్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ విద్యార్థులను ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, ప్రధాన కార్యదర్శి బి. ప్రవీణ్ కుమార్ తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.




## నెహ్రూనగర్‌లో అమ్మ మాట.. బడిబాట ఘనంగా ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ఈనెల10 నుండి 17వ తేదీ వరకు నిర్వహించబడుతున్న 'అమ్మ మాట.. బడిబాట' కార్యక్రమం ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం నెహ్రూనగర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లస్టర్ సూపర్వైజర్ సావిత్రి తెలిపారు. తల్లిదండ్రులలో విద్యా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం, చిన్నారుల భవిష్యత్తుకు విద్య ఎంత ముఖ్యమో తల్లిదండ్రులకు తెలియజేయడం,అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వివరించడం వంటివి తెలపడం జరిగిందన్నారు. అంగన్‌వాడీలలో అందిస్తున్న నాణ్యమైన విద్య,పౌష్టికాహారం గురించి వివరించడం, నూతన విద్యార్థులను చేర్పించడం, కొత్త విద్యార్థులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేరేలా ప్రోత్సహించడంఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలన్నారు.'అమ్మ మాట బడిబాట' కార్యక్రమం ద్వారా చిన్నారులలో పాఠశాల విద్య పట్ల ఆసక్తిని పెంచి, వారిని సకాలంలో అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించడంపై దృష్టి సారించబడుతోందని ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయడానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అంగన్‌వాడీ సేవలు, పిల్లల సంరక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించు కున్నారు. ఐసీడీఎస్ అధికారులు,ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-06-2025)MADK_nelgiri main pages (13-02).qxd 6/11/2025 5:51 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## యోగాతో ఆరోగ్యం మెరుగు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బోధన్ పట్టణంలో యోగ శిక్షకులు మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ కార్యక్రమం లో భాగంగా యోగ ప్రచారం ముమ్మరం చేయాలన్నారు.జూన్ 21న నిర్వహించే యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా చూడాలని చర్చించారు. అందరికీ ఆరోగ్యం ఆహారంతో పాటు యోగ ప్రాముఖ్యతను వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో యోగా టీచర్ మాధవి, కృష్ణవేని ,శ్రీనివాస ,సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన ఎద్దు చనిపోయిందని రైతు ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మాచనపల్లి తండా , రైతు గుగులోతు చక్రు వ్యవసాయ క్షేత్రంలో (లెవెన్ కె.వి ట్రాన్స్ఫర్) కలదు..విద్యుత్ అధికారులకు ఆ రైతు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆ ట్రాన్స్ఫర్ కొంచెం ఎత్తు భాగంలో పెట్టాలని వేడుకున్నా కనికరించని విద్యుత్ అధికారులు...ఈరోజు వ్యవసాయంలో తనకు వెన్నంటి నిలిచిన ఎద్దుకి ఆ 11 కెవి కరెంట్ షాక్ తగిలి ఎద్దు చనిపోవడం వలన ఆ రైతు కన్నీరు మునిరయ్యారు. ఈ ఎద్దు సుమారు 60 వేల రూపాయలు ఖరీదు కలదు. ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని ఆ రైతు కోరారు.



## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అధ్యక్షతన ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫిజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఏఐపీఎస్యు, పి డి ఎస్ యు, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం 20% నుంచి 30% వరకు ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుట జలగల్లాక పీడిస్తున్నారని, అదేవిధంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే బుక్స్, స్కూల్ డ్రెస్సు, పేరు తోటి అనేక డబ్బులు దండుకుంటూ విద్యాశాఖ అధికారులు కనీసం చర్యలు తీసుకోకుండా ఉండటం అనేది సిగ్గుచేటని ఆయన అన్నారు. దాంతోపాటు జీవో నెంబర్ 42, 91 ప్రకారం ఫీజులు పెంచాలంటే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు పేరెంట్స్ అభిప్రాయాల మేరకు కమిటీ ద్వారా నిర్ణయించి ఫీజులు పెంచాలి కానీ ఎప్పుడు కూడా కమిటీ ద్వారా ఫీజులు నిర్ణయించి పెంచినట్టు ఎప్పుడు దాఖలు లేవన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేసి ఫీజులు దోపిడీని అరికట్టాలని, దాంతోపాటు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 1 ప్రకారం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఫీజులు పెంచడం చట్టాన్ని అమలు చేయకపోతే మాత్రం రాబోయే కాలంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా కూడా ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి కర్క గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, నాయకులు టోకు, సంతోష్, రమేష్, మోతి, దినేష్, చరణ్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకలు

### కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కైలాష్ నేత వీరాభిమాని కైసర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ఓయూ జేఏసీ విద్యార్థి ఉద్యమ నాయకులు మునుగోడు ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకల సందర్భంగా కైలాష్ నేత వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఆసుపత్రిలో ఉన్నా రోగులకు,వృద్ధులకు ఆసుపత్రి సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు నడిపి లాఠీ దెబ్బలు వందల కేసులతో జైలు జీవితం గడిపిన గొప్ప ఉద్యమ నాయకులు పున్నా కైలాష్ నేత అని అన్నారు.వారి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనీ వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ మాస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.రాబోయే రోజుల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో మంచి పదవిలో ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిల్ల నరేష్,పత్రిక విలేకరులు కిషోర్ నేత, బోయ అనిల్ కుమార్,వైద్య సిబ్బంది,రోగులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో భారీ గాలివాన.. విద్యుత్ సరఫరాలో అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



సోమవారం సాయంత్రం ఎడపల్లి మండలాన్ని భారీ గాలివాన అతలాకుతలం చేసింది.ఈదురు గాలుల ధాటికి పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నేలకూలాయి. చెట్లు పడటంతో విద్యుత్ స్తంభాలు కూడా విరిగిపోయి, విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.దీంతో మండలంలోని చాలా గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.నేలకొరిగిన చెట్లు,విరిగిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన తీగల కారణంగా విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ, విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరిం చడానికి యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతు న్నాయని అధికారులు తెలిపారు. పలు గ్రామాల్లో పెద్ద చెట్లు రోడ్లకు అడ్డంగా పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.పంచాయతీ సిబ్బంది, ఆర్అండ్ బీ అధికారులు చెట్లను తొలగించారు. గ్రామాల్లోని కొన్ని కాలనీల్లో విద్యుత్ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూరు మండల పలు గ్రామాల వ్యక్తులు, మద్యం తాగి వాహనం నడిపినందుకు జైలు శిక్ష విధించారని,మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మానిక్ బండార్ చెక్కవద్ద 08.06 2025 రాత్రి వాహనాలు తనికి చేయగా మాక్లూర్ కేంద్రానికి చెందిన బుట్టముత్తెన్న, అమ్రాద్ గ్రామానికి చెందిన ఒడ్డెంవినీత్, అమ్రాద్ తాండాకు చెందిన మాలవత్ రవి, అనే వ్యక్తులు మద్యంతాగి వాహనం నడిపారని,వారిని మంగళవారం స్పెషల్ సెకండ్ క్లాస్ నిజామాబాద్ ముందు హాజరు పరుచగా,వారికి రెండురోజులు జైలు శిక్ష విధించారని మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు.

## తాడ్బిలోలిలో వ్యక్తి అదృశ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



రెంజల్ మండలంలోని తాడ్బిలోలి గ్రామానికి చెందిన 40 ఏళ్ల కూర్మ నాగేష్ అనే గొర్రెల కాపరి సోమవారం ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాలేదు.దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మంగళవారం రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఎస్సైచంద్ర మోహన్ తెలిపారు.నాగేష్ ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా నాగేష్ ఆచూకీ లభించక పోవడంతో,అతని భార్య సుమలత మంగళవారం రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.సుమలత ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, కూర్మ నాగేష్ గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే రెంజల్ పోలీసులకు తెలియజేయాలని ఎస్సై చంద్రమోహన్ కోరారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..?

భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పసిడి ప్రియులు బంగారం కొనడానికి అసలు వెనకాడరు. ఎంత ధర ఉన్న కొనుగోలు చేస్తారు. బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటాయి. ఎందుకంటే బులియన్ మార్కెట్లో బంగారం, వెండికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుంది. అందుకే బంగారం ధరలు ఒక రోజు పెరుగుతే, మరుసటి రోజు తగ్గుతాయి. గత కొన్ని రోజులుగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. జూన్ 10వ తేదీన దేశీయంగా బంగారం ధరల్లో స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 97,680 ఉండగా, మరోవైపు.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 89,540 రూపాయల వద్ద ఉంది. నేడు బంగారం ధరలు ప్రధాన నగరాల్లో ఎలా ఉన్నాయో చూద్దాం.

## రెవెన్యూ సదస్సులకు భారీ స్పందన.. జాన్కంపేట్‌లో రికార్డు స్థాయిలో దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారు. తాజాగా, 8వరోజు జాన్కంపేట్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ దత్తాత్రి వెల్లడించారు.మొత్తం 115 దరఖాస్తులు అందినట్లు, ఇది ఇప్పటివరకు జరిగిన సదస్సుల్లో ఒకే గ్రామం నుంచి వచ్చిన అత్యధిక సంఖ్య అని ఆయన తెలిపారు. రైతులు తమ భూరికార్డుల ప్రక్షాళన, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూవివాదాలు, మ్యుటేషన్లు, వారసత్వ మార్పిడి, ధరణి పోర్టల్‌లో సమస్యలు వంటి అనేక విషయాలపై దరఖాస్తులు సమర్పించారు. అందిన దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ దత్తాత్రి హామీ ఇచ్చారు. రైతులు తమ సమస్యలను నేరుగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ సదస్సులు మంచి అవకాశం కల్పిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సులు తమ భూ సమస్యల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా రెవెన్యూ సదస్సులు విజయవంతంగా కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎల్‌ఓసి అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



బాధిత కుటుంబానికి ఎల్ ఒసి మంగళవారం అందించారు.గుత్ప గ్రామానికి చెందిన బేబీ శివాన్షి, ఇటీవల అనారోగ్యముతో బాధపడుచు సర్జరికోసం, హైదరాబాద్ లోని గాంది ఆస్పిటలో అడ్మిట్ అయ్యారు.ఈ విషయమై ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరీ వినయ్ కుమార్ రెడ్డికి విన్న వించడంతో స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఒ సి ద్వారా 1,50,000 వేలా రూపాయల కాపిని బాధిత కుయలటుంబానికి అందించారు. బాధితులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ వినయ్ కుమార్ రెడ్డి దంపతులకు, బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## పంచాయతీ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మసీదు కమిటీ అభ్యంతరం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మస్జీద్-ఇ-సాలిక్ దర్గాకు వెళ్లే దారిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులపై మసీదు కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ నిర్మాణం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని కమిటీ సభ్యులు ఆవేదన చెందారు.మంగళవారం,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, మసీదు కమిటీ సభ్యులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సాదిక్ విలేకరులతో మాట్లాడుతూ... దర్గాకు వెళ్లే ఆరు అడుగుల దారిలో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు.అంతేకాకుండా, గ్రామ పంచాయతీ స్థలంలో, బోరు ఉన్న చోటనే పునాదులు తవ్వుతున్నారని ఆరోపించారు.ఈ బోరు ఎప్పుడు వేశారు,ఈ స్థలం ఎవరి పేరున రిజిస్టర్ అయింది అనే వివరాలు ఇవ్వాలని కమిటీ కార్యదర్శిని కోరింది.ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మసీదు కమిటీ డిమాండ్ చేసింది. దీనిపై స్పందించిన గ్రామ కార్యదర్శి రాజేందర్,నాలుగు రోజుల్లో ఆరు అడుగుల దారిని పునరుద్ధరిస్తామని హామీఇచ్చారు.ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. అయితే, ఇచ్చిన హామీ మేరకు దారిని కల్పించని పక్షంలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, రోడ్డుపై రాస్తారోకో చేపడతామని మసీదు కమిటీ హెచ్చరించింది.

## జాన్కంపేట్‌లో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో పుట్టపర్తి యాత్ర సందర్భంగా నిజామాబాద్‌లోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. రైతులు, పశువుల యజమానులకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశువులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.నిపుణులైన పశువైద్యులు పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వాటికి అవసరమైన వైద్య సేవలు అందించారు.ముఖ్యంగా, వివిధరకాల వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ ఉచిత పశువైద్య శిబిరం ద్వారా 50 పశువులకు పరీక్షలు నిర్వహించి,వాటికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దీనివల్ల జాన్కంపేట్ గ్రామ పశువుల యజమానులు లబ్ధి పొందారు. పశువుల ఆరోగ్యం,ఉత్పాదకత పెంపునకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామ ప్రజలు సత్యసాయి సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ భాస్కర్ గౌరీశెట్టి, సభ్యులు నాగరాజు,సురేష్, ప్రమోద్ కుమార్, శ్రీనివాస్ తో పాటు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.





since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వైద్య సేవల అమలులో యాజమాన్యం విఫలం

### ఎస్సిఈయు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలందించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమైందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి ఆరోపించారు. ఏరియా ఆసుపత్రిని ఆయన మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం దృష్ట్యా డిస్పెన్సరీ, ఏరియా ఆసుపత్రులను నిర్మించిన యాజమాన్యం సరైన డాక్టర్లను నియమించక, మందులను అందుబాటులో ఉంచక పోవడంతో కార్మికులలో సింగరేణి ఆసుపత్రుల పట్ల నమ్మకం కోల్పోతుందన్నారు. ఒకవైపు యాజమాన్యం రిఫరల్ వ్యవస్థను తగ్గించి, కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెబుతున్నప్పటికీ ఆచరణలో విఫలమవుతుందని మండిపడ్డారు.



ఏరియా ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల వైద్యసేవలకు స్కానింగ్ మిషన్లు, నవజాత పిల్లల సౌకర్యార్థం ఇంక్యుబేటర్లు అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవల కోసం సమీప పట్టణాలకు పంపించడంతో కార్మికులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గని ప్రమాదాలలో గాయపడ్డ కార్మికులు ప్రమాద రిపోర్ట్ తో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన అనంతరం ఫిట్ ఇచ్చే వరకు ఆసుపత్రిలో ఉంచు కోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఏర్పాటుచేసిన సిటి స్కానింగ్ మిషన్ పని చేయకపోయినా పట్టించుకోవడంలేదని, రక్త పరీక్షలను నిర్వహించే పరికరాలు,టెక్నీషియన్ల సంఖ్యను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. గెలిచిన సంఘం ఏరియా స్ట్రక్చరల్ సమావేశాల్లో కార్మిక సమస్యల పై యాజమాన్యంను ప్రశ్నించక పోవడంతో కార్మిక సంక్షేమం కుంటుపడుతుందని, స్ట్రక్చర్ సమావేశాలలో కార్మిక సమస్యలు ప్రస్తావిస్తున్నామని చెబుతున్న నాయకులు సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదో కార్మికులకు చెప్పాలని, ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇవ్వడం మానుకొని గత స్ట్రక్చర్ సమావేశాల్లోని డిమాండ్లను ఎందుకు పరిష్క రించడం లేదని యాజ మాన్యాన్ని నిలదీయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, లింగాల రమేష్, రాజ్ కుమార్, డి సురేష్, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల కోసం ఇంటింటికీ అధ్యాపకులు

### ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని ప్రచారం : ప్రిన్సిపాల్ గంగారాం

**టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మంగళవారం రోజు గాంధారి మండల కేంద్రంలోని ఇంటింటికి వెళ్లి అధ్యాపకులు విద్యార్థులను కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ లు తీసుకోవాలని ప్రచారం నిర్వహించారు. సర్కారు కళాశాలల్లో చదివితే కలిగే ఉపయోగాలను విద్యార్థుల తల్లి తండ్రులకు వివరిస్తున్నారు. ఉచిత పుస్తకాల పంపిణీ, బస్సు సౌకర్యం, స్కాలర్ షిప్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ జాయిన్ కావాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంసెట్ లో ఉచిత సీట్ల గురించి లెక్చరర్లు అర్థమయ్యే విధంగా వివరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గంగారాం తెలిపారుఈకార్యక్రమంలో లెక్చరర్లు రాజగోపాల్,లక్ష్మణ్, విజయ్ కుమార్,రమేష్, సరిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ భృతి కొరకు న్యాయశాస్త్ర పట్టభద్రులు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

షెడ్యూల్డ్ కులములకు చెందిన న్యాయశాస్త్ర పట్టభద్రులు శిక్షణ భృతి, న్యాయశాస్త్ర గ్రంథాలు, ఇతర ఫర్నీచర్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను అర్హులైన షెడ్యూల్డ్ కులములకు చెందిన 39 సంవత్సరాల లోపు న్యాయశాస్త్ర పట్టభద్రులకు 3 సంవత్సరాల పాటు న్యాయ పరిపాలనలో శిక్షణ నిమిత్తం జిల్లాలోని లా ఆఫీసర్లకు అటాచ్ చేయబడుతుందని, శిక్షణ కాలంలో నెలకు 3 వేల రూపాయల శిక్షణ భృతి, న్యాయశాస్త్ర గ్రంథాలు, ఫర్నీచర్ కొనుగోలు నిమిత్తం 50 వేల రూపాయలు ఒకసారి మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు షెడ్యూల్డ్ కులముల న్యాయశాస్త్ర పట్టభద్రులు బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండాలని, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉన్నట్లుగా మీ-సేవ ద్వారా జారీ చేయబడిన ధృవీకరణ పత్రము, కుల ధృవీకరణ పత్రము, బ్యాంక్ ఖాతా వివరాలతో జూన్ 11వ తేదీ నుండి జూలై 31వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్లైన్లో EPASS-https://telan-gana epass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత పత్రాలను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, వివరాలకు 9440628538, 9948019142 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యాయామ ఉపాధ్యాయులు మృతి..

**టైమ్స్ ఆఫ్ వార్త. మాక్లూర్**

మాక్లూర్ దాస్ నగర్ నవ్యభారతి గ్లోబల్ స్కూల్ వద్ద రోడ్డుప్రమాదంలో కంటేశ్వర్ ప్రాంతంలో నివాసముండే 45 సంవత్సరాల వయసుగల గోడ దివాకర్ టీచర్ (పిఈటి) చికిత్స పొందుతూ మృతి చెందాడని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మృతుడు జిల్లాపషద్ ఉన్నత పాఠశాల మోస్రాలో వ్యాయామ ఉపాధ్యాయునిగా గా విధులు నిర్వహిస్తున్నాడు. ఐయితే తన స్వంతగ్రామం బ్రాహ్మణ పల్లికి 30.05.2025 న వెళ్లి, తిరిగి తన స్వంత స్కూటీ పై వస్తుండగా, దాస్ నగర్ లో రోడ్డు ప్రమాదం జరుగగా, చికిత్సనిమిత్తం నిజామాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.తరువాత మెరుగైన వైదసం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించాడని ఎస్ ఐ తెలిపారు.

## పద్మశాలి సంఘం ఓటర్ లిస్ట్ విడుదల

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పద్మశాలి సంఘం ఎన్నికలకు సంబంధించి జూన్ 15న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఓటర్ లిస్ట్ ను విడుదల చేశారు. పట్టణంలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అడహాక్ కమిటీ సభ్యులు పద్మశాలి సంఘంలో నమోదైన ఓటర్లకు సంబంధించిన జాబితా ను విడుదల చేసి, పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అడహాక్ కమిటీ సభ్యులు పుట్ట సదానందం మాట్లాడుతూ, మార్కెట్ ఏరియా పద్మశాలి సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జూన్ 8 వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయడం జరిగిందన్నారు. సభ్యత్వం కలిగిన వారు జూన్ 15 జరగనున్న ఎన్నికలలో పాల్గొని నచ్చిన వారికి ఓటు వేసి గెలిపించు కోవాలని సూచించారు. జూన్ 13 సాయంత్రం 5 గంటల వరకు పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం పూర్తి చేసుకోవాలని నిర్ణీత సమయం తర్వాత ప్రచారం నిర్వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవ డం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జూన్ 15న నిర్వహించనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కుల బంధువులు పోటీలో ఉన్న అభ్యర్థులు కమిటీ సభ్యులకు సహకరించి ఎన్నికలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓ రాజశేఖర్, రమేష్, శ్రీనివాస్ లతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు

తెలంగాణకు భారీ వర్ష సూచన చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు.. నల్గొండ, మెదక్, వరంగల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే చాన్స్ ఉందని చెప్పింది. ఇక, హైదరాబాద్, రంగారెడ్డి, కరీనంగర్, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. ఈదురు గాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వానలు పడతాయన అంచనా వేసింది. ఈరోజు ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## సింగరేణి కార్మికుల అభివృద్ధి ఐఎన్టీయూసీ తోనే సాధ్యం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి కార్మికుల బ్రతుకులు మెరుగుపడి, సింగరేణి కార్మికులు అభివృద్ధి చెందాలంటే సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) కార్మిక సంఘం తోనే సాధ్యమని యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెగ్యులర్ రిటైర్డ్ కార్మికుల బ్రతుకులు మెరుగుపడాలంటే పోరాట చరిత్ర గల ఐఎన్టీయూసీ సంఘంతోనే సాధ్యపడుతుందని తెలిపారు. సింగరేణిలో పనిచేసే సంస్థకు లాభాలు గడింపజేసిన రిటైర్డ్ కార్మికులకు కనీస మందులు హాస్పిటల్స్ లో అందుబాటులో ఉంచకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని హాస్పటల్లో మందులు అందుబాటులో ఉంచి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని ఐ ఎన్ టి సి రాష్ట్ర నాయకులు జనక్ ప్రసాద్ గారితో సీఎండి కి విన్నవించడం జరిగిందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు అధికారులకు యాజమాన్యానికి మధ్యన సరైన సత్సంబంధాలు లేవని అధికారులు ప్రవర్తించడంతో విధులు నిర్వహించడంలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యాజమాన్యం చొరవ తీసుకొని అధికారులకు కార్మికుల మధ్య సమన్వయం ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మికులకు సొంతింటి కల నెరవేరేలా సింగరేణి యాజమాన్యం చర్యలు



తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కార్యదర్శి పానుగంటి స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి శంకర్ రావు, జాయింట్ కార్యదర్శి జగన్నాథ చారి, ఏరియా నాయకులు అక్రముద్దీన్, కన్నయ్య బాబు, రాములు, రాయనర్సు, రమేష్, పైడిపల్లి శ్రీకాంత్, తోట నరసయ్య, రోషన్, బాలకృష్ణ, రాజ్ కుమార్, పి శ్రీకాంత్, పిట్టల శివ, భరత్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కేకే 5 గనిని సందర్శించిన ఏఐటీయూసీ నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ఏరియాలోని కేకే 5 గనిని మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ సందర్శించి, కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి కోల్ ఇండియా కార్మికులకు భవిష్య నిధి (సిఎంపిఎఫ్) పై వడ్డీ శాతాన్ని తగ్గించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు జీతం నుండి 12 శాతం రికవరీ అయితే 12 శాతం యాజమాన్యం కలుగుతుందని, వాటికి వడ్డీని గతంలో 8.5 శాతం చెల్లించగా, వడ్డీని 8 శాతం చేశారు. ప్రస్తుతం దానిని 7.6 శాతానికి తగ్గించారన్నారు. బండ కిందికిపోయి, ఎంతో కష్టపడి బొగ్గు తీస్తూ, దేశానికి వెలుగులందిస్తున్న కార్మికులకు వడ్డీ శాతాన్ని తగ్గించడం చాలా దారుణమని తెలిపారు. వెంటనే వడ్డీ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేకే 5 గనిలో యాజమాన్యం ఆగడాలు అధిగమించాయని, మ్యాన్ పవర్ లేదంటూ, కార్మికులపై పనిభారం మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. శ్రమదానం పేరిట కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, గనిలో సరిగ్గా వెంటిలేషన్ లేదని, కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వెంటనే గాలి సప్లై చేయాలని, కార్మికుల పని స్థలాలలో సౌకర్యాలను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు ఇగ్గేటి రాజేశ్వరరావు, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, కమిటీ సభ్యులు మేకల సంతు, ఊదరి శ్రీకాంత్, ఓ శ్రీకాంత్, భగవాన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఆస్ట్రియా స్కూల్‌లో కాల్పులు

### 8మంది మృతి.. దుండగుడి ఆత్మహత్య



న్యూఢిల్లీ: ఆస్ట్రియాలోని గ్రాజ్ నగరంలో ఒక స్కూల్‌లో విద్యా ర్థి కాల్పులు జరపడం కలకలం రేపింది. ఓ విద్యార్థి జరిపిన కా ల్పులలో 8 మంది చనిపోయారు. తర్వాత కాల్పులు జరిపిన వి ద్యార్థి కూడా వాష్ రూమ్ లో ఆత్మహత్య చేసుకుని కన్పించాడని ఆస్ట్రియా మీడియా తెలిపింది. గ్రాజ్ నగరంలోని బోర్గ్ డ్రీ యర్ షుట్టెమ్ గాస్పె స్కూల్ లో ఈ ఘటన జరిగింది. కాల్పుల లో గా యపడిన టీచర్ తో సహా చాలామందిని ఆస్పత్రికి తరలించి చి కిత్స చేస్తున్నామని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే కహోర్ తెలిపారు. ఇది అత్యంత దారుణమైన విషా దం అని ఆమె అభివర్ణించారు. ఉదయం 10గంటల ప్రాంతంలో పాఠశాలనుంచి కాల్పుల శబ్దాలురావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కాల్పులలో తీవ్రంగా గాయపడిన వారిలో విద్యార్థులు, టీచర్లు కూడా ఉన్నారని వార్తాసంస్థ పేర్కొంది. ఈ ఘటన జరగగానే, స్కూల్ నుంచి విద్యార్థులను పంపివేసి , ఆ ప్రాంతంలో భద్రత పెంచారు. బాధితులకు వైద్యసిబ్బంది చికిత్స అందిస్తున్నారు. బంధువులు వారికి సహకరిస్తున్నారని స్థానికపోలీసు అధికారి తెలిపారు. కాల్పుల సమయంలో విద్యార్థులను రక్షించేందుకు టీచర్లు ప్రయత్నించి వారు గాయపడ్డారు. పదేళ్ల క్రితం, 2015 జూన్ 20న గ్రాజ్ నగరంలో కాల్పులు జరిగాయి. ఆ ఘటనలో ముగ్గురు చనిపోయారు. ఆ తర్వాత స్కూల్ లో కాల్పులు జరగడం ఇదే ప్రథమం.

## గొందలి సమాజ్ సంఘంను బీసీ జాబితాలో చేర్చాలి..

### మంత్రి పొన్నం, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి..

### రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం అధ్యక్షులు ఏక నాద్ దున్గే..



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

తెలంగాణ రాష్ట్ర బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను మంగళవారం వారి కార్యాలయంలో కలిసి గొందలి సమాజ్ సంఘం ను బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే,ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం బీసీ జాబితాలో చేర్చాలని బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు,తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో, కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలని, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే.సానుకూలంగా స్పందించిన బీసీ మంత్రి గా ఉన్న ప్రభాకర్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్.ఈ కార్యక్రమంలో యు.సందీప్, జి.అనిల్, ఆర్.సూరజ్, కె.పందరి, ఆర్.జగదీష్, గొందళి సమసజ్ సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
11-05-2025
5

# భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లి వార్డు కార్యాలయంలో మండల తహశిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్పాండే, పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప తహశిల్దార్ అతీష్ కుమార్ లతో కలిసి రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం దొనబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ నెల 12వ తేదీన 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని, తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేసేందుకు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించాలని, బడి వయస్సు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండే విధంగా ఉపాధ్యాయులు తమ పరిధిలో తగు చర్యలు తీసుకునేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల హాజరు శాతంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేలా అందరు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు, తేళ్ల హరికృష్ణ పుట్టినరోజు వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




భాగ్యనగర్ కాలనీలోని మీడియా ఆఫీస్ వద్ద జరిగిన తేళ్ల హరికృష్ణ పుట్టినరోజు వేడుకకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని హరికృష్ణ ని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ పుట్టినరోజు వేడుకలలో జనసేనపార్టీ నాయకులు కొల్లా శంకర్ , కలిగి నీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ్ , పోలేబోయిన శ్రీనివాస్ , పులగం సుబ్బు పాల్గొని హరికృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# టిపిసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన బండి రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన జీవిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నూతన కార్యాలయంలో (కైతలాపూర్) కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు,గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్ )..

# గుండెపోటుతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాషా మృతి..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని


తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతకాని మండలం జగన్నాధపురం గ్రామ టిడిపి కార్యదర్శి ఎస్.కె భాషా గుండెపోటుతో మరణించారు వారి యొక్క భౌతికకాయాన్ని చింతకాని మండలం టిడిపి నాయకులు సందర్శించి వారికి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి దారగాని రామారావు, కార్యనిర్వాహక కార్యదర్శి ,కూచిపూడి సుధాకర్,మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ. జగన్నాధపురం గ్రామ టిడిపి అధ్యక్షులు కేతపోయిన సురేష్ తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా తేళ్ల హరికృష్ణ పటేల్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన సహపాత్రికేయులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలో ధ్వని దినపత్రిక లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు గా విధులు నిర్వహిస్తున్న తేళ్ల హరికృష్ణ పటేల్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలో గల ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సహపాత్రికేయులు దాదే వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్రీధర్ పటేల్, సతీష్ నాయుడు, కాసాని రంజిత్ లతో కలసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. బీసీ నాయకుడిగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు. అనంతరం జన్మదినం సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు...




# బాలానగర్ డివిజన్లోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

### సమస్యల ను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు..

### కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి బాలానగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పై పరిశీలన చేశారు... ముందుగా దిల్ ఖుష్ నగర్ లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. ఇందులో ప్రధానంగా విద్యుత్ హైటెన్షన్ లైన్ల సమస్యలు , డ్రైనేజ్ వ్యవస్థ గురించి ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా సమస్యల ను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేశారు.. అనంతరం బాలనగర్ వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజు కాలనీలో రోడ్ల సమస్య లు, ఇతర కాలనీలో డ్రైనేజ్, విద్యుత్తు, స్ట్రీట్ లైట్ మొదలగు సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకు రాగా.. ఆయా సంబంధించిన విభాగ అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.. అలాగే చాలామంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అయోమయంలో ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి తగిన వివరణ ఇవ్వాలని అధికారులకు తెలిపారు... అలాగే గత పది ఏళ్ల కాలంలో బాలానగర్ ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని ఫ్లైఓవర్లు, రోడ్లు మంచినీటి పైప్లైన్లు ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలతో డివిజన్ ను తీర్చిదిద్దామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మాట అటు ఉంచితే నిధులు మంజూరైనా పెండింగ్ పనులు కూడా పూర్తి చేయటం లేదని అసహనం వ్యక్తం చేశారు.. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకునీ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు రోడ్లు డ్రైనేజ్ విద్యుత్ వ్యవస్థలను మెరుగ్గా అందించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....

# అయ్యప్ప స్వామి ఆలయంలో గోశాలను ప్రారంభించిన రాజేశ్వర్ రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా నిర్మించిన గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గోవు మన సంప్రదాయానికి, ఆధ్యాత్మికతకు, వ్యవసాయానికి ప్రాణాధారం. ఇటువంటి గోశాలలు సమాజానికి పెద్ద వరంగా నిలుస్తాయి. పౌరులందరూ గోవును సంరక్షించే దిశగా ముందుకు రావాలి," "గోశాలలు మన పాఠశాలలవలె, మానవతా విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయి. గోవు సంరక్షణ మన ధర్మం, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో కూడా జరుగాలి" అని వారు తెలియజేశారు. గోపూజ, గోవుల అర్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి, గోశాల నిర్వాహకులను రాజేశ్వరరావు అభినందించి, గోవులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వాటిని సంరక్షించాలన్నారు...

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అర్చకులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ధూప,దీప, నైవేద్య నిధులు విడుదల చేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు రాజప్ప, సదాశివనగర్ మండల రాజశేఖర్ పంతులు, సంగమేశ్వర పంతులు, ప్రసాద్, జగదీశ్వర్, భాస్కర్, గంగాధర్, స్వామి తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా చెట్లను తొలగిస్తే కఠిన చర్యలు..

### ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డానియల్

టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ



ముదిగొండ మండల కేంద్రం అయ్యగారి పల్లి నుండి బాణాపురం తండ దాకా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణంలో ఎటువంటి అనుమతులు లేకుండా 17 భారీ చెట్లను తొలగించడంతో ఫారెస్ట్ అధికారులు స్పందించారు. అనుమతులు లేకుండా భారీ వృక్షాలను ఇష్టం వచ్చినట్లుగా ఎలా తొలగిస్తారని సంబంధిత గుత్తేదారులను అధికారులను ప్రశ్నించారు.భారీ వృక్షాలను తొలగించడంపై ఉన్నతాధికారులకు ఫారెస్ట్ అధికారులు నివేదిక పంపించినట్టుగా సెక్షన్ ఆఫీసర్ తెలిపారు.



# చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

### లైసెన్స్ సర్వేయర్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం.

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తు దారులకు తెలిపారు.ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్ధపడుతోందని అన్నారు. భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా...? ఏ పంటలు సాగు చేస్తున్నారు ..? వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసిల్దార్ కూరపాటి అనంత రాజు, ఎంపీడీవోచుంచు శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
11-05-2025


# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

**యూరియాకు బదులు నానో యూరియా వాడండి.. ఖర్చులు తగ్గించి పంట పెట్టుబడులు పెంచడమే లక్ష్యం**

**మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి**

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



రైతుల ఆదాయానికి ఊతం సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ప్రవేశపెట్టడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి, పంట దిగుబడులను పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంద ని మండల వ్యవసాయ అధికారి కె. ప్రజాప్రతి అన్నారు. నానో యూరియా ప్రత్యేకతలు మరియు ప్రయోజనాలు: అధిక సామర్థ్యం: 500 మిల్లీలీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరియా బస్తాకు సమానం. ఇది మొక్కలకు నత్రజనిని మరింత సమర్థవంతంగా అందిస్తుంది, తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

### దిగుబడి పెరుగుదల:

నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8% వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది మొక్కల కిరణజన్య సంయోగక్రియను మెరుగుపరుస్తుంది మరియు వేరు వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

### ఖర్చు ఆదా:

సాంప్రదాయ యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా బాటిల్ తక్కువ ధరకే లభిస్తుంది, ఇది రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. రవాణా మరియు నిల్వ ఖర్చులు కూడా తగ్గుతాయి.

### పర్యావరణ హితం:

నానో యూరియా నేల, గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. యూరియా లీచింగ్ (నేలలోకి ఇంకిపోవడం) వాయువులుగా మారడం వల్ల కలిగే నష్టాలను నివారించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తుంది.

### సులభమైన వినియోగం:

నానో యూరియాను నీటిలో కలిపి ఆకులపై పిచికారీ చేయవచ్చు. ఇది రైతులు సులభంగా ఉపయోగించగలదు మరియు శ్రమను తగ్గిస్తుంది. మొక్కలు అవసరమైన నత్రజనిని నేరుగా ఆకుల ద్వారా గ్రహించుకుంటాయి.

### మొక్కల ఆరోగ్యానికి మేలు:

నానో కణాలు మొక్క కణాలలోకి సులభంగా ప్రవేశించి, మొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి అవసరమైన నత్రజనిని అందిస్తాయి. ఉపయోగించని నత్రజని మొక్కలో నిల్వ చేయబడి, అవసరమైనప్పుడు నెమ్మదిగా విడుదల అవుతుంది.

### వినియోగ విధానం:

నానో యూరియాను పంట పూత దశకు ముందు లేదా విత్తిన 20 రోజుల తర్వాత రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించబడింది. 20-25 లీటర్ల ట్యాంక్‌కు 3-4 క్యాప్స్ (75-100 ఎం.ల్) నానో యూరియాను కలిపి పిచికారీ చేయాలి.నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించడానికి కృషి చేస్తుంది. నానో యూరియా రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్థిరమైన మరియు పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని రైతులు ఈ నానో యూరియాను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు త్వరగా అందించాలి..

**మండల ప్రత్యేక అధికారి బీమ్లా నాయక్**


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



ప్రభుత్వ పాఠశాలలను శానిటేషన్ చేసి పునర్ ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని చిన్నగూడు మండల ప్రత్యేక అధికారి బీమ్లా నాయక్ అన్నారు.మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు కు, అంగన్వాడీ టీచర్లు కు, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీమ్లా నాయక్ మాట్లాడుతూ ఈనెల 12 నుంచి పాఠశాలు ప్రారంభం అవుతున్నందున పాఠశాలు, అంగన్వాడీ సెంటర్లు,హాస్టల్ శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలని సూచనలు జారీ చేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్, యస్ టి హాస్టల్, యస్ సి హాస్టల్ విజిట్ చేసి పాఠశాలలో అంగన్వాడీ సెంటర్లు,హాస్టల్ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామారావు, మండల పంచాయతీ అధికారి రజనీ, సూపర్ వైజర్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు,

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని




చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరిపిస్తే ఉచిత యూనిఫామ్, నోట్ బుక్స్ స్కాలర్షిప్ ఇవ్వటం జరుగుతుందని, ప్రవేట్ స్కూల్లో దీటుగా ప్రభుత్వ పాఠశాల నడుస్తునాయని తెలియచేశారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పుల్లారావు, పూర్ణచంద్రరావు పూర్వ విద్యార్థి గుండ్ల రాంబాబు , గ్రామస్తులు దగ్గుపాటి బ్రహ్మం, వలపట్ల శ్యామ్ , దారెల్లి దివ్య గుండ్ల పద్మ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మీ, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫారాలు ధ్వంసం: కాపర్ వైర్లు చోరి.

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



నాగులవంచ సబ్- స్టేషన్ పరిధిలో గత ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 21 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫారాలు ధ్వంసం చేసి కాపర్ వైర్లు చోరి చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే దొంగతనాలు ఇలా ఉంటే ముమ్ముందు దొంగతనాలు ఎలా ఉంటాయోనన్న రైతులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మత్కెపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల చొరవతో చింతకాని, ముదిగొండ మండలాలతో కలిపి మత్కెపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటు కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఖమ్మం జిల్లాలోని ఖమ్మం మరియు నేలకొండపల్లి మార్కెట్ యార్డుల విభజన ద్వారా చింతకాని, ముదిగొండ మండలాలతో మత్కెపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్కెట్ యార్డు ఏర్పాటు ద్వారా మొక్క జొన్న, పత్తి రైతులు నేరుగా గరిష్ట మద్దతు ధర కు అమ్ముకునే వీలు కలగడంతో పాటు, రైతులు మంచి ఆదాయం పొందే అవకాశం కలుగుతుంది.

# కర్ణాటకలో తాజాగా కుల గణన

**రాష్ట్రప్రభుత్వానికి కాంగ్రెస్ అధిష్టానం ఆదేశం**

**డిప్యూటీ సీఎం. డికె శివకుమార్**

**కొత్త కులసర్వేలో విస్మరించిన వర్గాలకు ప్రాధాన్యం**

**అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్న డికె శివకుమార్**

బెంగళూరు: కర్ణాటకలో తాజాగా కులగణన సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ నాయకత్వం ఆదేశించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ బుధవారం తెలిపారు. కులగణన విషయంలో కొన్ని వర్గాలలో తమను విస్మరించారన్న భావన నెలకొన్న నేపథ్యంలో ఏ వర్గానికి అన్యాయం జరగకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు, తనకు పార్టీ హైకమాండ్ సూచించినట్లు శివకుమార్ తెలిపారు. గతంలో నిర్వహించిన కులగణనపై పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు లేవనెత్తిన వివిధ అంశాలను ప్రస్తావించి ఈ సర్వేలో ఎవరూ విస్మరింపబడని విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రనాయకత్వం కోరింది. గతంలో జరిగిన కుల సర్వేలో తాము పాల్గొనలేకపోయామని భావిస్తున్న ప్రతి ఒక్కరికీ మేము కొత్త గా అవకాశం కల్పిస్తామని డికె శివకుమార్ తెలిపారు. కేబినెట్ సమావేశంలో వివరంగా చర్చించి, ప్రణాళికా బద్ధంగా నిర్వహించడం ద్వారా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు. 2015లో సిద్దరామయ్య ప్రభుత్వంహయాంలో చివరిసరిగా రూపొందించిన విధానాల ప్రకారం నిర్వహించిన కులసర్వం వివాదానికి దారితీసింది. అనేక వర్గాలు ఈ సర్వే ఫలితాలతో విభేధించాయి.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న**



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ (డిటి) ఎల్ ప్రసన్న అన్నారు. మంగళవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో చంద్రుగొండ రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న రైతులు పాల్గొని వారి సమస్యలను దరఖాస్తు రూపంలో గ్రామసభలో అందజేశారు. దరఖాస్తు అందుకున్న రెవిన్యూ అధికారులు దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసుకొని. రైతులకు దరఖాస్తు అందినట్టుగా రిసిప్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో నూతన భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలు రైతుల ద్వారా తెలుసుకొని సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులన్నిటిని నమోదు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. అలాగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకొని వారు ఈనెల 12వ తేదీలోపు రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ తారచంద్, పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, సీనియర్, జూనియర్, అసిస్టెంట్లు, రైతులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్స్త్రీ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు.వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్ధతులు ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని షీ రాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు.మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపీడీవోకు అందిస్తూ నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.చింతకాని స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, షి రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్ధాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకుని వచ్చామని, తనకు ఒక సంవత్సరం గడువు ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నాయని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దారు అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రెండు సంస్థలు.. రూ.2125 కోట్లు

**రాష్ట్రానికి రానున్న భారీ పెట్టుబడులు ముందుకొచ్చిన యుఎఇ**

**కంపెనీలు శైవ గ్రూప్, తారానిస్ క్యాపిటల్ రాష్ట్రానికి చెందిన**

**ఐదు కంపెనీలతో అవగాహన ఒప్పందం మూడేళ్లలో**

**రూ.24వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న యుఎఇ కంపెనీలు**

హైదరాబాద్ : రాష్ట్రంలో యూఏఈకు చెందిన శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రూ.2125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు రాష్ట్రానికి చెందిన అయిదు స్థానిక కంపెనీలతో ఈ రెండు సంస్థలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో అవగాహన ఒప్పందం చేసుకున్నాయన్నారు. తద్వారా కొత్తగా మరో 5020 మంది తెలంగాణ యువతకు ఉపాధి లభిస్తుందని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పం అని ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో పేర్కొన్నారు. 18 నెలల్లో 60వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తీసుకువచ్చామని తెలిపారు. ఫలితంగా ప్రైవేటు రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయని, ఈ ప్రయాణంలో నేడు మరో గొప్ప అడుగు ముందుకేశామని అన్నారు. అటు సంక్షేమం..ఇటు అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా దూసుకెళ్తున్న తెలంగాణ పురోగతిలో భాగస్వామయ్యేందుకు ముందుకువచ్చిన యూఏఈకి చెందిన ప్రముఖ కంపెనీలు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ ను ప్రభుత్వం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంయుక్తంగా రివలేషన్స్ బయోటెక్ లో రూ.1360 కోట్లు, మనాకిన్ బయోలో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ లో రూ.80 కోట్లు, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.90 కోట్లు, యంత్ర టెక్ కంట్రోల్స్ లో రూ.255 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయని చెప్పారు. ఇది తొలి అడుగు మాత్రమే అని, రాబోయే మూడేళ్లలో బయోటెక్, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్, ఎనర్జీ, ఫిన్ టెక్, పబ్లిక్ సెక్టార్స్ తదితర రంగాల్లో లో మరో రూ.24వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు శైవ గ్రూప్, టారనిస్ కేపిటల్ సంసిద్ధత వ్యక్తం చేశాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ రెండు కంపెనీలు రాబోయే మూడేళ్లలో బయోటెక్ రంగంలో తినుబండారాల్లో చక్కెర శాతాన్ని తగ్గించడం, యాంటీ డయాబెటిక్, ఫుడ్ మేనేజ్ మెంట్ ఉత్పత్తులు, పబ్లిక్ సెక్టార్ లో ఫోర్త్ సిటీ, ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకువచ్చిన వీరికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. కొందరు రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి వారికి మేం తీసుకువస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉద్యోగాలు కనిపించడం లేదా? ఒక్కసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. ఇక్కడి యువత ప్రతిభే తమకున్న పెద్ద ఆస్థి అని, డిగ్రీ, ఇంజినీరింగ్ పట్టా తీసుకుని బయటికి వచ్చే



విద్యార్థుల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదనే ఫిర్యాదు పారిశ్రామికవేత్తల నుంచి తరచూ వస్తోందని, ఈ అంతరాన్ని తగ్గించేందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామన్నారు. అందరి భాగస్వామ్యంతో కోర్సులకు రూపకల్పన చేసి కావాల్సిన మానవ వనరులను రెడీమేడ్ గా అందిస్తున్నామని, ఖర్చు, శ్రమ తగ్గిస్తున్నామని పారిశ్రామికవేత్తలకు వివరించారు. తెలంగాణ ఒక రాష్ట్రం కాదని, అవకాశాల గని అని, ప్రతిభకు కేరాఫ్ అడ్రస్ అన్నారు. కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, ఆవిష్కరణలకు కేంద్రం అని, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు గమ్యస్థానం మీ ఎదుగుదలే అని, రాష్ట్రాభివృద్ధి అని నమ్మే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, అందుకే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాయ్ డిన్ రోచ్, శైవ గ్రూప్ ఛైర్మన్, సీఈవో అమిత్ జగన్నాథ్ వర్మ, టారనిస్ కేపిటల్ సీఈవో నికోలస్ ఎస్.బింగ్ హామ్, రివలేషన్స్ బయోటెక్ ఎండీ రవిచంద్ర బీరం, మనాకిన్ బయో డైరెక్టర్ జశ్వంత్ ప్రణవ్ యతిరాజాం, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్ మెంట్స్ అడ్వైజర్స్ సీఈవో సంకర్ష్ చందా, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పాండురంగా రావు తమ్మినేని, యంత్ర టెక్ కంట్రోల్స్ సీఈవో సమీర్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతమైన వలసదారుల నిరసనలు

**లాస్ ఏంజెల్స్ కు అదనపు బలగాలు తరలించిన ట్రంప్**

**ట్రంప్ పై దావాకు సిద్ధమైన కాలిఫోర్నియా స్టేట్**



లాస్ ఏంజెల్స్: వలసదారుల నిరసనలు మరింత ఉధృతం అయిన తరుణంలో అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ లాస్ ఏంజెల్స్ లో అదనంగా దాదాపు 700 మంది మెరైన్ లను మోహరించాలని ఆదేశించారు. తన దూకుడు వలస విధానాలనకు నిరసన తెలుపుతున్న వారిపై గతంలో కంటే తీవ్రంగా విరుచుకు పడతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు.
సోమవారం వరుసగా నాల్గో రోజున కూడా వలసదారుల నిరసనలు కొనసాగాయి. వలసదారులను నిర్బధించిన ఫెడరల్ డిటెన్షన్ సెంటర్ ఎదట వేలాది మంది ప్రదర్శనకారులు గుమికూడారు. నిరసన తెలిపారు. లాస్ ఏంజెల్స్ డౌన్ టౌన్ లోని విధుల్లో పెద్దఎత్తున గుమికూడిన ప్రజలను వెంటనే ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఆ తర్వాత మెరుపు లాఠీలను విసిరి, రబ్బర్ బులెట్లతో కాల్పులు జరిపారు. ఫెడరల్ డిటెన్షన్ సెంటర్ వెలుపల గుమికూడిన ప్రదర్శన కారులు అక్కడి నేషనల్ గార్డ్ లపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నినాదాలు చేశారు. పందులూ.. ఇళ్లకు పొండి.. షేమ్ షేమ్%ఔ%షేమ్.. అని విమర్శించారు. ట్రంప్ ఆదేశించినట్లు మరిన్ని నేషనల్ గార్డ్ బలగాలను తరలించేవరకూ, ఫెడరల్ ప్రభుత్వం ఆస్తులను పరిరక్షించేందుకు, సిబ్బందిని కాపాడేందుకు మెరైన్ల బెటాలియన్ లను పంపుతామని అమెరికా ఆర్మీ తెలిపింది. ఫెడరల్ గవర్నమెంట్ ఆస్తులు, భవనాలకు ముప్పు పెరుగుతున్నందువల్ల, శాంతి భద్రతల పరిరక్షణకు దాదాపు 700 మంది యాక్టివ్ %-% డ్యూటీ యూఎస్ మెరైన్ లను లాస్ ఏంజెల్స్ లో మోహరించినట్లు అమెరికా రక్షణమంత్రి పీటర్ హెగ్సేత్ తెలిపారు.కాగా, మెరైన్ లు నగరానికి వస్తారని తమకు అధికారికంగా ఏలాంటి నోటిఫికేషన్ రాలేదని లాస్ ఏంజెల్స్ పోలీసు చీఫ్ జిమ్ మెక్ డోన్నెల్ తెలిపారు. ట్రంప్ పై దావాకు సిద్ధమైన కాలిఫోర్నియా మరోవైపు కాలిఫోర్నియా స్టేట్ సోమవారం ట్రంప్ పాలనపై నేషనల్ గార్డ్, మెరైన్లమోహరింపును నిరోధించాలని దావా వేసింది. ఇది ఫెడరల్ స్టేట్ సార్వభౌమత్వం ఉల్లంఘన గానే వాదించింది.ట్రంప్ మొదట 2వేల మంది సైనికులను మోహరించి, తర్వాత మరో 2 వేల నేషనల్ గార్డ్ దళాలను మోహరిస్తున్నట్లు కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

మొదటి పేజీ తరువాయి

స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్‌గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నారని తెలిపారు. తాజా పథకంలో విద్య, వివాహ రుణంలో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు. రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం అని, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పీక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చిందని, గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయని, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని తెలిపారు. పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ : తెలంగాణ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రంలోని వనరులను వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామని, 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75శాతం టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్‌డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని, అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో తగ్గిన జననాలరేటు..

మొదటి పేజీ తరువాయి

జనాభా 15 నుంచి 64 ఏండ్లలోపు వయో వర్గానికి చెందినది. ఇది వర్కింగ్ ఏజ్ గ్రూప్. అత్యధిక జనాభా వర్కింగ్ ఏజ్ గ్రూప్‌లో ఉండటం అనేది భారత్‌కు కలిసొచ్చే అంశం. ఈ ఏజ్‌లోని వారికి తగినన్ని ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తే భారత్ ఆర్థికంగా మంచి పురోగతిని సాధిస్తుంది. భారత జనాభాలో 10-24 ఏండ్లలోపు వారు 26శాతం, 0-14 ఏండ్లలోపు వారు 24శాతం, 10-19 ఏండ్లలోపు వారు 17 శాతం మంది ఉన్నారు. అదే విధంగా 65 ఏండ్లకుపైబడిన వారు భారత్‌లో కేవలం 7 శాతం మందే ఉన్నారు. ప్రజల ఆయుర్దాయాలు పెరుగుతున్నందున రాబోయే కొన్ని దశాబ్దాల్లో 65 ఏండ్లకుపైబడిన వయో వర్గంలోని వృద్ధుల సంఖ్య మరింత పెరగొచ్చు.2025 నాటికి భారతదేశంలోని పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏండ్లుగా, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏండ్లుగా ఉంది.



# మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్..



**700 గ్రామాలకు తీవ్ర అంతరాయం...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరా మరోసారి నిలిచిపోయింది. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు గత మూడు రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగూరు నుండి సరఫరా అయ్యే ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ, బోధన్ డివిజన్ల పరిధిలోని సుమారు 700 గ్రామాలకు నీరు అందడం లేదు. నీరు లేకపోవడంతో స్థానికులు పాత మినీ వాటర్ ట్యాంకులు, వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుంది. మూడు రోజులుగా నీళ్ల రాకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల వద్ద ట్యాంకర్లు ఉన్నప్పటికీ, అవి సరిపడా నీటిని సరఫరా చేయలేకపోతున్నాయి.సింగూరు నీటి పంప్ వద్ద మిషన్ భగీరథ



పైప్‌లైన్‌లో చిన్నపాటి మరమ్మతులు జరుగుతున్నాయని మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు తెలిపారు.ఈ మరమ్మతులకు మరో రోజు సమయం పడుతుందని,అప్పటివరకు సింగూరు నుండి సరఫరా అయ్యే 700 గ్రామాలకు నీటి సరఫరా ఉండదని అధికారులు పేర్కొన్నారు. గతంలోనూ సింగూరు వద్ద పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు 10 రోజులు ఇబ్బందులు పడ్డారు. ఇలా తరచూ పైప్‌లైన్ లీకేజీల వల్ల నీటి సరఫరా నిలిచిపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇటీవల కురిసిన భారీ గాలి వానల వల్ల గ్రామాల్లో చెట్లు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.దీని కారణంగా గ్రామ పంచాయతీల ద్వారా సరఫరా అయ్యే బోర్ నీళ్లు కూడా ప్రజలకు అందడం లేదు.ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసినా అది సరిపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు

**పండుగ వాతావరణంలో పాఠశాలలు**

**పునర్ ప్రారంభించారు**

**మనఊరు - మనబడి కార్యక్రమాన్ని జిల్లాలో**

**విజయవంతం చేయాలి**

**ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ పై**

**ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అధ్యక్షతన విద్యాశాఖ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనలు, ఆరోగ్యం న్యూట్రిషన్ అందించాలనీ, సూచించినందున, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధనలు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తరగతులు సబ్జెక్టుల వారిగా నిర్వహించడం జరుగుతుందని స్వచ్ఛమైన ఆహారం అందించడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు పిల్లలకు తెలియపరచి 100% ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు,పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం పునర్



ప్రారంభం అవుతున్న సందర్భంగా ఒక పండగ వాతావరణం లో పాఠశాలలు ప్రారంభించాలని పరిసరాలను పరిశుభ్రంగా సానిటేషన్ చేయాలన్నారు, వేసవి సెలవులు ప్రధానోపాధ్యాయులకు సబ్జెక్టు టీచర్లకు ఫిజికల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి పిల్లలకు మంచి విద్య బోధనలు అందించేందుకు ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు, రాష్ట్రంలోనే జిల్లా విద్యాశాఖ మొదటి స్థానంలో నిలిచినందున అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాదిలలో అదేవిధంగా ముందస్తు ప్రణాళికలతో సాగాలన్నారు.ఈ సమీక్షలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులపై అనేక ముఖ్యమైన అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు,బడి బాట ప్రగతిపై నివేదిక: రోజువారీ అడ్మిషన్ డేటా, పాఠశాలవారీగా విద్యార్థుల నమోదు ఆదేశించారు.అంగన్‌వాడీ నుండి విద్యార్థుల నమోదు: కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో అంగన్‌వాడీల నుండి విద్యార్థులందరినీ మన ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని ఆదేశించారు.జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు: మండలాల్లోని జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలల వివరాలు, ఇప్పటికే ప్రారంభించినవి, త్వరలో ప్రారంభించబోయేవి గురించి ఏ రకమైన ప్రణాళికల ద్వారా ఆ పాఠశాలలను పున ప్రారంభిం చాలని కోరారు, ఇంటర్మీడియట్ అడ్మిషన్ వివరాలు: పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటర్ కాలేజీలలో అడ్మిషన్ వివరాలు, ఇంకా నమోదు కాని విద్యార్థుల వివరాలను ఇంటర్మీ డియట్ విద్యాశాఖ వారికి అందజేసి అందరు విద్యార్థులు ప్రభు త్వం జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. గ్రాండ్ పేటీఎం పాఠశాల పరిశుభ్రత: జూన్ 12న నిర్వహించబోయే గ్రాండ్ పేటీఎం యొక్క యాక్షన్ ప్లాన్, పాఠశాలలు శానిటేషన్ వాటర్ ఫెసిలిటీ సివిల్ వర్క్స్ ఎలక్ట్రిఫికేషన్ అన్ని తరగతుల పరిశుభ్రం చేయాలన్నారు,
విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యత గల విద్యాప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా పాఠశాలలన్నిటిని మన వసతులను సౌకర్యాలను తల్లిదండ్రులకు చూపించాలని అవగాహన కల్పించారని,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ లతో పాటు నాణ్యమైన గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మహంకాళి బుచ్చయ్య, డి సి బి సెక్రటరీ బాలాజీ, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, ఏపీ సంతోష్, డి సి బి అసిస్టెంట్ సెక్రటరీ సతీష్ , ముజాహిద్, పాల్గొన్నారు.